రాగం: మణిరంగు

తాళం: ఆది

జయ జయరామ సమరవిజయరామ
భయహర నిజభక్తపారీణరామ

1. జలధి బంధించిన సౌమిత్రిరామ
సెలవిల్లు విరచిన సీతారామ
అల సుగ్రీవునేలిన అయోధ్యరామ
కలిగి యజ్ఞముగాచే కౌసల్యరామ

2. అరి రావణాంతక ఆదిత్యకులరామ
గురు మౌనులను గాచే కోదండరామ
ధరనహల్య పాలిటి దశరథరామ
హరురాణినుతుల లోకాభిరామ

౩. అతి ప్రతాపముల మాయామృగాంతకరామ
సుత కుశలవ ప్రియ సుగుణరామ
వితత మహిమల శ్రీవేంకటాద్రిరామ
మతిలోన బాయని మనువంశరామ